**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.12.10.2018.**

# తాళాం పగలకొట్టి దౌర్జన్యంగా ఇంటిలోకి ప్రవేసించి గొడవ పడిన కేసులో నిందితురాలకి జరిమానా

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని పటమట పోలీస్‌స్టేషన్‌లో **నమోదైన క్రైం.నెం.747/2015 సెక్షన్ 448, 427, 323 ఐ.పి.సి.** కేసులో నిందితురాలైన గుంటూరు జిల్లా, తాడేపల్లికి చెందిన ఇక్కుర్తి ఉదయ లక్ష్మీ(33)పై ది.12.10.2018న 4వ అదనపు ఛీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో నేరం రుజువైనందున నిందితురాలికి రూ.1,000 జరిమాన విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి విజయవాడ, పటమటకు చెందిన ఇక్కుర్తి వేణుబాబు(27) అను అతని వదినగారైన పై నిందితురాలు ది.03.11.2015వ తేది మధ్యహ్నాం 3 గంటల సమయంలో ఫిర్యాది ఇంటికి వచ్చి భలవంతంగా రాయితో ఇంటికి వేసిన తాళాంను పగలకొట్టి ఇంటిలోని వస్తువులను చిందర వందరగా పడవేయటం జరిగింది.

ఈ నేపథ్యంలో జరిగిన సంఘటనపై ఇక్కుర్తి వేణుబాబు(27)ఇచ్చిన ఫిర్యాదు మేరకు పటమట పోలీస్‌స్టేషన్ ఎస్.ఐ శ్రీ రెహమాన్ జానీ గారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరిగింది. దర్యాప్తులో భాగంగా నిందితురాలైన గుంటూరు జిల్లా, తాడేపల్లికి చెందిన ఇక్కుర్తి ఉదయ లక్ష్మీ(33)ను ది.04.01.2017న అరెస్ట్ చేయడం జరిగింది.

దర్యాప్తులో భాగంగా నిందితురాలైన గుంటూరు జిల్లా, తాడేపల్లికి చెందిన ఇక్కుర్తి ఉదయ లక్ష్మీ(33)పై కేసు నిరూపించ బడటంతో, 4వ అదనపు ఛీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జి శ్రీమతి యు.ఇందిరాప్రియదర్శిని గారు, ఈ రోజు అనగా ది.12.10.2018న నిందితురాలికి రూ.1,000 జరిమాన విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది. ఈ కేసును ప్రాసిక్యూషన్ తరుపున శ్రీమతి హిమబిందు గారు, సి.యమ్.ఎస్ ఇన్‌స్పెక్టర్ శ్రీ జి.శ్రీనివాస్ గారి పరివేక్షణలో ఐదుగురు సాక్షులను విచారించడం జరిగింది.

---xx---